# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం:నీలం మధు ముదిరాజ్

**విశ్వంభర, హైదరాబాద్:**

అభివృద్ధి సంక్షేమాలే ప్రధాన ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పని చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ పరిధిలోని వినోబా నగర్, సాయి రామ్ నగర్, సీతా నగర్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు గ్యారంటీ ల అమలు చేస్తూ ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. జనాభా ప్రతిపాదికన రాజకీయ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో బీసీ బిల్లుపై అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలను ప్రోత్సహిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్లు ఇస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను బరిలో నిలిపిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తట్టుకోలేక అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ బిజెపి పార్టీలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో యాదవ బిడ్డ నవీన్ కు టికెట్ ఇస్తే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఆ



రెండు పార్టీల రాజకీయ కుట్రలను తట్టుకోవాలంటే బీసీలంతా ఒక తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. బీసీలను మోసం చేస్తున్న రెండు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పాలంటే నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు మురారి గాంధీ, బాలకృష్ణ, విగ్నేష్, బాబు రావు,సతీష్ యాదవ్, ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, ధనరాజ్, గోవర్ధన్, ఓంకార్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు..

## హై స్కూల్ ప్రహరీ గోడకు భూమి పూజ

**విశ్వంభర,ఇనుగుర్తి:**



మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన హై స్కూల్ ప్రహరీ నిర్మాణానికి కి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.5లక్షలు మంజూరు చేయగా శనివారం గోడ కట్టడానికి భూమి పూజ చేశారు. స్కూల్ కు ప్రహరీ గోడ లేకపోవడంతో ఆ గ్రామ మాజీ సర్పంచి నీలం యాకయ్య రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి సంబంధిత నిధులు విడుదల చేశారు. రవిచంద్ర కు ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దీకొండ వెంకన్న,కురెల్లి సతీష్,నీలం యాకయ్య,గడ్డం యాకమూర్తి,చిర్ర గోని యాకమూర్తి,పూజారి కొమరయ్య,నీలం వెంకన్న, మల్లేశం,గడ్డం ఐలయ్య,కొట్టం యాక మూర్తి, దొండ శ్రీనివాస్,గడ్డం శ్రీనివాసు,రాజాలు, ఐలయ్య. షేరు శ్రీనివాస్,పాషా,మల్లయ్య,లింగన్న,ఉమ్మ గాని ఐలయ్య పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ షాపుల ఓనర్లు నిబంధనలు పాటించాలి

**విశ్వంభర,సిద్దిపేట:**



ఫ్లెక్సీ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ సూచించారు. సీపీ విజయ్ కుమార్ ఆదేశాలతో ఏసీపీ ఫ్లెక్సీ, ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రధాన చౌరస్తాల్లో వాహనాలు, ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టొద్దని సూచించారు.ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడంవల్ల ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముందని చెప్పారు. 10ఫీట్స్‌పై, ప్రభుత్వ స్థలాలలో పెట్టొద్దని తెలిపారు. ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ఫ్లెక్సీలు పెడితే పూర్తికాగానే తీసేయాలని సూచించారు. వాహనదా రులకు ఇబ్బంది కలుగొద్దని లేదంటే హోర్డింగ్స్‌కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**విశ్వంభర, షాద్ నగర్:**



శనివారం ఉదయం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ.సి.టి.సి (ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్)ను,క్షయ పరీక్ష ల్యాబ్ ను,జనరల్ ల్యాబ్ ను మరియు పి.పీ యూనిట్ ను , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఐ సి టి సి సెంటర్లో,జనరల్ పేషెంట్ల పరీక్ష రిజిస్టర్ ను మరియు గర్భవతులకు నిర్వహించే పరీక్ష యొక్క రిజిస్టర్ ను,పరిశీలించారు.క్షయ వ్యాధి ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను పరిశీలించి, క్షయ వ్యాధి సూపర్వైజర్ యొక్క రిజిస్టర్ ను పరిశీలించి,రిజిస్టర్లో అందరి పేషంట్ల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని హెచ్చరించారు. క్షయవ్యాధి నీ పరిశీలించే ల్యాబ్ లోని రిజిస్టర్లను,ప్రతి వారము పరిశీలించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.తదుపరి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి సిబ్బందిని మెచ్చుకున్నాం.తదుపరి పి.పి యూనిట్ యొక్క సిబ్బందితో మాట్లాడుతూ,వారి యొక్క విధి నిర్వహణలో నిర్వహించే ప్రోగ్రామ్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.శనివారం ఔట్రిచ్ ఏరియాలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఐ సి టి సి కౌన్సిలర్ శ్యాంసుందర్, క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ, రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, మరియు పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత,రవి కుమార్ మరియు ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముగిసిన 'అంతర్-విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం

## విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

**విశ్వంభర, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ నిర్వహించిన అంతర్-విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం,-2025-26, క్రీడాతత్వం, సమష్టికృషి, అజేయమైన క్రీడా స్ఫూర్తితో విజయవం తంగా ముగిసింది. ఇది కేవలం ఒక ఆటల పోటీలుగానే కాక, ఓర్పు, ఐక్యత, అవిశ్రాంతంగా రాణించాలనే తపనల పండుగగా సాగింది. ఉత్కంఠ భరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహభరితమైన చివరి క్షణాల వరకు, టోర్నమెంట్ అద్భుతమైన విన్యాసాలు, ఉత్కంఠభరితంగా ఆయా క్రీడలను ప్రదర్శించడమే గాక, ఇందులో పాల్గొన్న వారందరిపై చెరగని ముద్ర వేసింది. ఈ టోర్నమెంటులో దాదాపు 60 విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన 120కి పైగా క్రీడా జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.గస్టో అంటే కేవలం గెలవడం, లేదా ఓడిపోవడం కాదని, ఇది పట్టుదల, స్నేహం, క్రీడల ద్వారా జీవితంలోని గొప్ప పాఠాలను నేర్చుకోవడంగా నిర్వాహకులు అభివర్ణించారు. జీవితంలోని ప్రతి రంగంలోనూ బృంద కృషి, అంకితభావం, క్రీడా. స్ఫూర్తి యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని వారు అభిలషించారు. ఇది విజయవంతం కావదానికి సహకరించిన ప్రతి



ఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య- క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి విజేతలకు క్రీడా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. గస్టో - 2025-26ని మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరించిన ప్రతి ఒక్కడికీ నిర్వాహకులు కృత్షతలు తెలియజేశారు. గస్టో-2027ను మరింత ఉన్నతంగా, సాటిలేని ఉత్సవంగా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే సిసలైన వేదికగా నిలపాలని అభిలషిస్తూ, ఈ వేడుకలను ముగించారు.

## గంజాయి విక్రయాలపై పటిష్ట నిఘా

**విశ్వంభర, సిద్దిపేట:**



గంజాయి ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతీ ఒక్కరు సహకరించాలని చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ సూచించారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఇబ్రహీంనగర్ గ్రామంలోని టీ, కిరాణా షాపులు, అనుమానాస్పద ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం సైఫ్ మాట్లాడుతూ సీపీ ఆదేశాలతో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి విక్రయిస్తే డయల్ 100, యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో పోలీస్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేశం మున్సిపల్ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలి

**విశ్వంభర, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ అధికారులకు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ఇంద్రేశం మున్సిపల్ ఏర్పడి మూడు నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు కార్మికులకు జీతాలు అందలేదు. గ్రామపంచాయతీ సమయంలో ఉన్న రెండు నెలల జీతాలు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్మికులందరికీ వెంటనేపెండింగ్ జీతాలువిడుదల చేయాలని,కనీసవేతనం రూ.26,000గా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు యూనిఫాం, రైన్‌కోట్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఐడీ కార్డులు, సబ్బులు, నూనెలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఇంద్రేశం మున్సిపల్ వేగంగా అభివృద్ధి చెందుతున్నా, ప్రభుత్వం నుంచి ముందుచూపు లేకపోవడం విచారకరమని నాగేశ్వరరావు విమర్శించారు. జీతాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసుకొని కుటుంబాలను పోషిస్తున్నారని, వెంటనే



చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పోచయ్య, సభ్యులు మల్లేశం, ఆంజనేయులు, నర్సింలు, గండయ్య, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కార్తిక మాస వనభోజనాలు

**విశ్వంభర, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ కార్తిక మాస వనభోజన కార్యక్రమంలో భాగంగా గౌడ్స్ అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గౌడ్స్ కార్తిక మాస వనభోజన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేవిధంగా గౌడ్ కమ్యూనిటీ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఇలాంటి మంచికార్యక్రమాలునిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం ముఖ్య నాయకులు, గౌడ బంధువులు, మహిళలు పాల్గొన్నారు.

# వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలుగా చెల్లించాలి

**విశ్వంభర, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఇస్నాపూర్ మున్సిపల్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం కార్మికులకు రూ.15,500 మాత్రమే వేతనం వస్తోందని, ఇది జీవనావసరాలకు సరిపడదని పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఇస్నాపూర్, చిట్కుల్, లక్డారం, రుద్రారం, పాశమైలారం వార్డులలో పనిచేస్తున్న ఎలక్ట్రిషన్లు,వాటర్ మెన్లు, పారిశుద్ధ కార్మికులు, అటెండర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు వంటి సిబ్బంది తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని అన్నారు.మున్సిపల్ ఏర్పడి దాదాపు పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కార్మికులకు యూనిఫార్ములు, ఈఎస్ఐ, పీఎఫ్, ఐడి కార్డులు, సబ్బులు, నూనెలు, బెల్లం, రైన్‌కోట్లు, టార్చ్‌లైట్లు వంటి మౌలిక సదుపాయాలు ఇవ్వలేదని విమర్శించారు. దాదాపు రూ.20 కోట్ల డిమాండ్ ఉన్న ఇస్నాపూర్ మున్సిపల్‌లో కార్మికుల సమస్యల పట్ల అధికారులు మొండి చెయ్యి చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిష



నర్ తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి మానేయ, సభ్యులు శ్రీనివాస్, సుదర్శన్, యాదయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేడు పంట నష్టంపై ఇనుగుర్తిలో సర్వే

**విశ్వంభర,ఇనుగుర్తి:**



మొంథా తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట పై నేడు( ఆదివారం) మండల కేంద్రం ఇనుగుర్తి లోని బంగారు కత్వ బందరు కుంట,కోతికత్వ చెరువుల పారకం కింద గల నష్టపోయిన వరి పొలాల సర్వే నిర్వహిస్తామని ఏ ఈ ఓ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌తీసుకొని, అందుబాటులో ఉండి తమ పంట పొలాలను చూపించి పంట నష్టం రాయించు కోవాలని సూచించారు. రైతులు తమ తమ పొలాల వద్ద ఫోటో దిగవలసి ఉంటుందన్నారు. సమ యం తక్కువగా ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని మరోసారి సర్వే నిర్వహించిన చోటికి రావడం కుదరదని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలి

**విశ్వంభర హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం జరిగింది. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి , డివిజన్ ఇంచార్జ్ షరీఫ్ , బూత్ ఇన్ చార్జ్‌లు మరియు మైనార్టీ నాయకులతో కలిసి ప్రచార వ్యూహాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రేపటి నుండి ప్రతి బూత్ ఇన్‌చార్జ్ మరింత చురుకుగా వ్యవహరించి, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కేటీఆర్, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత ని గెలిపించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, ముఖ్యంగా మైనార్టీ సమాజ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్, స్థానిక



నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజాయతీ చాటిన కానిస్టేబుల్

**విశ్వంభర, సిద్దిపేట:**



జిల్లా కేంద్రంలోని మోడ్రన్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ స్వామి నిజాయతీ చాటుకున్నాడు. రుచిత అనే అమ్మాయి శనివారం మోడ్రన్ బస్టాండ్ నుంచి విక్టరీ చౌరస్తా వరకు ఆటో లో ప్రయాణిస్తూ బ్యాగ్ మరిచిపోయింది. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ స్వామి ఫోన్ ద్వారా అమ్మాయి సమాచా రం తెలుసుకుని బ్యాగ్ అప్పగించారు. పోయిన తన బ్యాగ్ దొరకడంతో బాధితు రాలు సం తోషం వ్యక్తం చేసింది. కానిస్టేబుల్ స్వామి కి కృతజ్ఞతలు చెప్పింది. ఈ సందర్భంగా స్వామిని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఏసీపీ సుమన్ కుమార్ అభి నందించారు.